క్లుప్తంగా

పశువులకు చికిత్స



లింగంపేట: మండలంలోని భవానిపేట గ్రామంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 35 పశువులకు గర్భాశయ, 17 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్లు మండల పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురెందర్, సర్పంచ్ నర్సమ్మ, గోపాలమిత్ర పర్యవేక్షకుడు కృష్ణ, అజాజుద్దీన్, కిషన్, శివలాల్, ఉపసర్పంచ్ కుమార్, సాయిలు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ అందజేత



రామారెడ్డి: విద్యార్థుల సౌకర్యార్థం మండలంలోని గోకుల్ తండా ప్రాథమిక పాఠశాలకు శనివారం ఐతే భాస్కర్, వెంకటలక్ష్మి టీవీని అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి గోవర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీధులన్నీ శుభ్రంగా ఉండాలి



ఎల్లారెడ్డిరూరల్: కార్మికులు వీధులన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ సూచించారు. మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌తో కలిసి ఆయన శనివారం తెల్లవారుజామున క్షేత్రస్థాయికి వెళ్లి కార్మికుల హాజరును పరిశీలించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



పిట్లం(జుక్కల్): ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఏఎస్సై లింబాద్రి సూచించారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి పిట్లం – బాన్సువాడ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌రావ్, సిబ్బంది రవిచంద్రగౌడ్, సాయగౌడ్, కాశగౌడ్, లాల్‌సింగ్ తదితరలు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి



పిట్లం: మండలంలోని కంభాపూర్ గ్రామానికి చెందిన యువరైతు బసవరాజ్ (39) గుండె పోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

హై మాస్ట్ లైట్లు ప్రారంభం



మాచారెడ్డి: మండలంలోని గజ్యా నాయక్ తండా చౌరస్తాలో హైమాస్ట్ లైట్లను ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, జెడ్పీటీసీ మిన్కూరి రాంరెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో చుక్కాపూర్ ఆలయ కమిటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మాజీ చైర్మెన్ శ్రీనివాస్ చారి, నాయకులు కిషన్, శ్రీధర్ రావు, అబ్దుల్, హెమ్లనాయక్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని చేరుకోవాలి

నస్రుల్లాబాద్: విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధులు సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆ సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేఖ, చంద్ర మోహన్, సరిత పాల్గొన్నారు.

30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

పిట్లం: రేషన్ షాపుల్లో ఈ నెల 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రాంమ్మోహన్‌రావ్ వెల్లడించారు. ఈ నెల బియ్యం పంపిణీ ఆలస్యంగా ప్రారంభించినందున గడవు పొడిగించినట్లు తెలిపారు.

మాఘమాస జాతర..

మాఘమాసం నెల ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. పలు ఆలయాల్లో హోమం, అభిషేకాలు, బోనాలు నిర్వహించారు. కొన్నిచోట్ల భక్తులు వన భోజన కార్యక్రమాలు నిర్వహించారు.



భీమేశ్వరాలయంలో ఎంపీ బీబీపాటిల్

- భక్తులతో ఆలయాలు కిటకిట
- భీమేశ్వరాలయాన్ని దర్శించుకున్న ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే సురేందర్

తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్ భీమేశ్వరాలయంలో అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఉత్తరం నుంచి దక్షిణం వైపు ప్రవహిస్తున్న గంగానదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మండలం నుంచే కాకుండా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. భీమేశ్వరాలయ అభివృద్ధికి ఎంపీ రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని వెల్లడించారు. మండలంలోని ఎర్రపహాడ్, చందాపూర్, చిట్యాల, కాలోజివాడి, సంగోజివాడి, దేమికలాన్ గ్రామంలో గల శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.

సలాబత్‌పూర్ ఆలయంలో..

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో మాఘ అమావాస్య సందర్భంగా అంజనేయస్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు, అరవింద్, శైలేంద్ర మహరాజ్‌లు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట: మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరాలయంతోపాటు గోలిలింగాల శివారులోని మంజీరనది ఒడ్డున ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

మద్దికుంటలో..

రామారెడ్డి: మండలంలోని మద్దికుంట బుగ్గరామలింగేశ్వరుడి ఆలయంలో మాఘం అమావాస్య వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తులు అటవీ ప్రాంతంలో వన భోజనాలు చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లచ్చిరెడ్డి, ప్రధాన పూజారి ప్రభాకర్ పంతులు, ప్రధాన కార్యదర్శి లింగామాచారి తదితరులు పాల్గొన్నారు.

దేవేంద్రుని గుట్ట..

మండలంలోని పెద్దమల్లారెడ్డిలోని దేవేంద్రుని గుట్ట మాఘం అమావాస్య సందర్భంగా శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ సమీపంలోని కోనేరులో భక్తులు స్నానమాచరించి శంకరుడు, శ్రీసీతా రాముల వార్లను దర్శించుకున్నారు. వాసవీ క్లబ్ ఆద్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

కామారెడ్డి రూరల్: మండలంలోని క్యాసంపల్లి, దేవునిపల్లి, టేక్రియాల్, చిన్నమల్లారెడ్డి, గర్గుల్ తదితర గ్రామల్లో శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో మాఘం అమావాస్య వేడకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని దేవతలకు బోనాలకు ఊరేగించారు. రాజంపేట మండల కేద్రంలోని దుర్గమ్మ, పెద్దమ్మ ఆలయాల వద్ద ఎడ్ల ప్రదర్శన నిర్వహించారు.



తాండూర్ త్రిలింగేశ్వరాలయంలో భక్తులు



భీమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

లింగంపేట: మండల కేంద్రం సమీపంలో పెద్దవాగులోని మల్లేషం మండుగులో భక్తులు స్నానాలు ఆచరించి శివాలయంలో మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకృష్ణ ఆగ్రో ఫారం రైస్ మిల్ యజమాని మ్యాడం రవికుమార్ భక్తులకు అన్నదానం చేశారు.

హనుమాన్ ఆలయంలో రుద్ర హోమం

పిట్లం: మండలంలోని పోతురెడ్డి పల్లి హనుమాన్ ఆలయంలో శనివారం రుద్ర హోమం నిర్వహించారు. ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



ఎమ్మెల్యే సురేందర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది



పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో హోమం



నిజాంసాగర్ మండలం మంజీరా నదిలో భక్తులు

కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తేజ స్వామి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని అచ్చంపేట నాగమడుగులోభక్తులు మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు.అక్కడే బండరాళ్లపై ఉన్న నాగజముడు, శివుని విగ్రహాలకు వేద పండితుడు సంజీవరావ్‌శర్మ తదితరుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.

ఆధ్యాత్మికం

■ సిద్దరామేశ్వరాలయంలో పూజలు



భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్దరామేశ్వరాలయంలో ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ రవిందర్‌బాబు శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆయల పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేసి సత్కరిచారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్, గౌడసంఘం ప్రతినిదులు దుబ్బాగౌడ్, అనంత్‌గౌడ్, వినోద్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

■ అల్లమా ప్రభు జాతరలో భక్తుల సందడి



నస్రుల్లాబాద్: మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లిలోని అల్లమా ప్రభు జాతరలో భక్తుల సందడి నెలకొంది. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి ఆత్మ లింగాన్ని దర్శించుకున్నారు. ఆదివారం రథ యాత్ర నిర్వహించానున్నట్లు సర్పంచ్ అన్నం సత్యానారాయణ తెలిపారు.

■ దేవునిపల్లిలో మహాయజ్ఞం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి శివాలయంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. పందిరి చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, సిద్దిరాములు మహరాజ పోషకులు ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, ఉరుదొండ నరేష్, చిన్నోళ్ల గోపాల్‌రావు, నీలం వెంకటి, పాత రాజులు, తన్నీరు శేఖర్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

■ ఘనంగా శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

మండలంలోని లక్ష్మిదేవునిపల్లి లక్ష్మినర్సింహస్వామి కల్యాణంను శనివారం వైభవంగా నిర్వహించారు. స్థానికులతో పాటు అంతంపల్లి, సంగమేశ్వర్, భిక్కనూరు, గొట్టిముక్కుల కాచాపూర్ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో సందడి నెలకొంది.



భిక్కనూరు మండలం జంగంపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

■ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు..

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం గంగమ్మకు బోనాలను సమర్పించి ఒడి బియ్యం, కట్నకానుకలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జి, ఆ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి శివపార్వతి, గంగమ్మల కల్యాణంలో పాల్గొన్నారు.

జాబ్ కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవాలి

కామారెడ్డి రూరల్: ఉపాధిహామీ కూలీలకు సంబంధించిన జాబ్ కార్డులకు ఆధార్ లింక్ 23లోగా పూర్తి చేయాలని ఎంపీవో మలహరి ఆదేశించారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 15లోగా వంద శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శృతి పాల్గొన్నారు.

బిచ్కుంద: జాబ్ కార్డుకు ఆధార్ లింక్ తప్పనిసరి అని ఎంపీడీవో ఆనంద్ పేర్కొన్నారు. ఆధార్ లింక్ చేసుకోకుంటే కూలీలు పనులు చేసుకునే అవకాశాన్ని కోల్పోతారని పేర్కొన్నారు.

నాగిరెడ్డిపేట: ఉపాధి కూలీల జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్ చేయాలని ఎంపీడీవో రఘు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీవో శ్రీకాంత్, ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీవో విజయ్‌కుమార్

రుణాల కోసం ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న దృశ్యం

బిచ్కుంద: మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపీడీవో ఆనంద్ బ్యాంక్ అధికారులతో కలిసి దరఖాస్తులను పరిశీలించారు.

23న రాజంపేటలో..

రాజంపేట: రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 23న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు.

మూడు నెలల్లో కొత్త బస్టాండ్ నిర్మాణం



ఎల్లారెడ్డిలో బస్టాండ్ ఆవరణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

- 15 రోజుల్లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో రూ. 3 కోట్లు ఖర్చు చేసి మూడు నెలల్లో ఆర్టీసీ కొత్త బస్టాండు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణాన్ని మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి గత జూన్‌లోనే నిధులు కేటాయించినట్లు తెలిపారు. బస్టాండ్‌లో ఉన్న వ్యాపారులు ఇతర ప్రాంతాలకు మార్చుకునేందుకు నెల రోజుల సమయం ఇవ్వాలని కోరడంతో బస్టాండ్ నిర్మాణ పనులు వాయిదా వేసినట్లు వెల్లడించారు. 15 రోజుల్లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి అభివృద్ధి చేస్తుంటే ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగ్జీవన్, నాగిరెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ నారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జలందర్‌రెడ్డి, ఆదిమూలం సతీష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనునాయక్, నాగరాజు తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం



ఎల్లారెడ్డి పట్టణంలో స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు

బాన్సువాడ రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

జీవదాన్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని జీవదాన్ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. పాఠశాల ఫాదర్ థామస్ క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జోబిష్, ఉపాధ్యాయులు షాదుల్లా, శ్రీకాంత్, నిర్మల, భైరవప్రసాద్ పాల్గొన్నారు.



దేశాయిపేట్‌లో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కార్యవర్గం ఎన్నిక



వాహన ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మాచారెడ్డి: మీడియం గూడ్స్ వాహనాల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ మక్బుల్, గౌరవాధ్యక్షులుగా ఎల్.రాములు, ఆర్.రమేష్, ఉపాధ్యక్షుడిగా బన్సి నాయక్, ప్రధాన కార్యదర్శి డి.నారాయణ యాదవ్, కార్యదర్శిగా చీర్ల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా డి.మధునాయక్, ఆర్గనైజర్‌గా ఎం.రాజు నాయక్, ముఖ్య సలహాదారుగా పి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మోహన్, బాల్ నర్సింహులు, సుభాష్, చంద్రం, ప్రభాకర్, సేవ్యా నాయక్‌లను ఎన్నుకున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



టీచర్‌ను సన్మానిస్తున్న స్పీకర్ పోచారం

లింగంపేట: మండలంలోని ఒంటర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మిని బాన్సువాడ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వారిని ప్రభుత్వం గుర్తిస్తుందని ఈ సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేసిన సావిత్రి బాయిఫులే 192వ జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయురాలును సన్మానించారు.



ప్రశంసాపత్రం అందుకున్న ఉపాధ్యాయులు

రామారెడ్డి: మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు సునీత, చంద్రకళను స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్మాంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి



పెద్దకొడప్‌గల్ మండలం చిన్న దేవిసింగ్ తండాలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



నాగిరెడ్డిపేట మండలం అచ్చాయపల్లిలో పరీక్షిస్తున్న డాక్టర్

పెద్దకొడప్‌గల్: కంటి సమస్యలున్న ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్న దేవిసింగ్ తండాలో ఆయన కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. 117 మంది కంటి పరీక్షలు చేయగా 29 మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 14 మందికి ఆపరేషన్ కోసం రెఫర్ చేశామని సూపర్‌వైజర్ నాగమణి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమాకాంత్, ఏఎస్ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని అచ్చాయపల్లిలో మూడురోజులుగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం శనివారం ముగిసింది. గ్రామ పంచాయతీ పరిధిలోని అచ్చాయపల్లి, రామక్కపల్లి గ్రామాలకు చెందిన 318 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీవో శ్రీనివాస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

నస్రుల్లాబాద్: మండలంలోని బస్వాయి పల్లిలో శనివారం 115 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శ్రీలేఖ తెలిపారు. వీరిలో 77మందికి అద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎం ఉమాదేవి, స్రవంతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వంద శాతం పన్ను వసూలు చేయాలి

పెద్దకొడప్‌గల్: వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని సముందర్ తండా పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యదర్శి సుజాతకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో సూర్యకాంత్ ఉన్నారు.

పెరటి కోళ్ల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్: సబ్సిడీతో పెరటి కోళ్ల పెంపకం కోసం 23లోగా దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యాధికారి రవికిరణ్ తెలిపారు. 45 కోళ్ల యూనిట్‌కు రూ.1,080, 25 కోళ్ల యూనిట్‌కు రూ. 600 చెల్లించాలన్నారు. ఆసక్తిగల వారు ఆధార్ కార్డు, ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి అర్బన్: పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మిరాజం, గాంధారి మాజీ జెడ్పీటీసీ తానాజీరావు తదితరులు పాల్గొన్నారు.